స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

సిఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత ముఖ్యం

- బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

2 లో..

యాదాద్రి భువనగిరి	సంపుటి: 2	సంచిక: 77	బుధవారం, 5 ఆగస్టు, 2026	ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి	పేజీలు: 8	వెల: 5-00
YADADRI BHUVANAGIRI	VOLUME : 2	ISSUE : 77	WEDNESDAY, AUGUST 5, 2026	EDITOR : POLOJU SRINIVASA CHARY	PAGES : 8	RS : 5-00

17 నుంచి సీఎం రేవంత్

విదేశీ పర్యటన

- రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఫారిన్ టూర్
- ఢిల్లీకి బయల్దేరిన ముఖ్యమంత్రి
- అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ

హైదరాబాద్, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనలకు వెళ్లనున్నారు. ఈనెల 17 నుంచి సెప్టెంబరు 10 మధ్య నాలుగు దేశాల్లో పర్యటించేం దుకు ఏర్పాట్లు చేశారు. యూకే, అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి బృందం పర్యటించనుంది. పలువురు పారి శ్రామిక వేత్తలతో సమావేశాలు కానున్నారు. ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులతో పాటు రాష్ట్రం లో విదేశీ యూనివర్సిటీలు, క్రీడలు, శిక్షణ సంస్థల భాగస్వామ్యంపై చర్చించనున్నారు. ఈనెల 16న ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించి 21ఏళ్లకే చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఉండాలంటూ తీర్మానం చేసే అవకాశం ఉంది. ఇవాళ రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు. రేపు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాద వ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అనుమ తులు, నిధులపై చర్చించనున్నారు. తెలంగా ణలో ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలను తీసుకురావడం, యువతలో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను మిగతా 2లో..

పకడ్బందీగా పోలీస్ నియామకాలు

2 లో..

- పరీక్షల నిర్వహణపై ప్రత్యేక నిఘా పెట్టాలి
- పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి
- సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- నియామక ప్రక్రియకు భంగం కలిగించాలని కొన్ని శక్తుల ప్రయత్నం
- నిఘా వర్గాల నుంచి సిఎంకు సమాచారం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రజలు తెలుసుకోవాలి

- 2019-24 కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా నాశనం
- సంస్థలను నిర్వీర్యం చేసి అప్పుల ఊబిలోకి నెట్టారు
- మేం అధికారంలోకి వచ్చాక మునుపెన్నడూ లేనంత కష్టపడ్డాం
- పీపీపీని వ్యతిరేకించిన వారే భోగాపురం ఎయిర్‌పోర్టు క్రెడిట్ తీసుకున్నారు
- వైసీపీ హయాంలో 10.3 శాతం వృద్ధి
- ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించాం
- సమాజంలో మార్పు కోసమే పీ4 కార్యక్రమం
- బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం
- మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు
- పెట్టుబడుల ఆకర్షణకు 28 నూతన పారిశ్రామిక పాలసీలు
- 23లక్షల కోట్ల ఎంఓయులు కుదుర్చుకున్నాం
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై శ్వేతపత్రం విడుదల
- విభజన నాటి నుంచి రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థికస్థితిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్

అమరావతి, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర సమగ్ర సమాచారం ప్రజలకు తెలపడం ము ఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. సంపద పెరిగి తేనే ఉపాధి పెరుగుతుంది. వైసీపీ అధికారంలో ఉన్న ప్పుడు 10.3 శాతం మాత్రమే వృద్ధి సాధించినట్లు తెలి పారు. ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించామని ము ఖ్యమంత్రి వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచగ లిగితేనే సంతృప్తి. సమాజంలో మార్పు తేవాలనే పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. పీ4 వల్ల 2.4లక్షల కుటుం బాలకు సాయం అందుతోంది. సమాజంలో ఆర్థిక అస మానతలు తగ్గించడమే ప్రథమ ప్రాధాన్యం. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. అందుకే.. మార్గద ర్శి' బంగారు కుటుంబం నినాదం తీసుకొచ్చానని చంద్రబాబు వివరించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన విడియా సమావేశంలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. ప్రజలకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నా.. ఇదొక చారిత్రక అంశం. ఇప్పటి వరకు ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ మిగతా 2లో..

తమిళనాట రాజకీయ రచ్చ..

- సీఎం విజయ్, సినీ నటి త్రిషపై పరోక్ష విమర్శలు
- ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్.. • కోర్టు ఆదేశాలతో విడుదల

చెన్నై: తమిళనాడులో సీఎం విజయ్, సినీ నటి త్రిషపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో అరెస్టయిన ఉదయనిధి స్టాలిన్ ను పోలీసులు విడుదల చేశారు. పోలీసులు ఉదయనిధి స్టాలిన్‌ను సెంగిపట్టి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి సుమారు గంటన్నరపాటు విచారించిన అనంతరం విడుదల చేశారు. కావేరి జలాల అంశం పై జరిగిన సభలో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు నటి త్రిషను ఉద్దేశించినవిగా విమర్శలు రావడంతో మిగతా 2లో..

అగమ్యగోచరంగా ప్రభుత్వాస్పత్రులు

- ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు
- కమిషనర్ లేక గాలిలో దీపంలా వైద్యవిధాన పరిషత్
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వా స్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. గ్రా మీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరి స్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయ మని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టు పెట్టారు. గత రెండు నెలలుగా మిగతా 2లో..

ప్రభుత్వ కార్యాలయాలకు

టీ-ఫైబర్ ఇంటర్నెట్

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశం

హైదరాబాద్, ఆగస్ట4 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యా లయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించా లని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సవిక్షా స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్దేశిత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభు త్వ కార్యాలయానికి టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా పైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియో గిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్పాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడు వు విధించారు. ఈ పక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాల ను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-ఫైబర్ కనెక్టివిటీ మిగతా 2లో..

ప్రముఖ నటుడు ప్రదీప్ సింగ్ రావత్ కన్నుమూత

- ముంబయిలోని తన నివాసంలో గుండెపోటు
- పలువురు సినీ, ప్రముఖుల సంతాపం

2

ఐకమత్యత ద్వారానే సంపూర్ణ అభివృద్ధి

మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్

2 లో..

మసాలాలకు కల్తీ ఘాటు

- నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ
- 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం
- 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు
- కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు
- కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం
- ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ 'ఫ్నా్ట అధి కారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసు కున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసా లా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహిం చి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసు లు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 3 క్రిమి నల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లా త్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలా ల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు.



కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వ చ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కల్తీ మసాలా త యారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసు లు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసు లో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామ ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించా రు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సి ట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. మిగతా 2లో..

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 77
బుధవారం
5 ఆగస్టు, 2026

ప్రముఖ నటుడు ప్రదీప్ సింగ్ రావత్ కన్నుమూత

హైదరాబాద్, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య): ప్రముఖ నటుడు ప్రదీప్ సింగ్ రావత్ (74) తుదిశ్వాస విడిచారు. ముంబయిలోని నివాసంలో గుండెపోటుతో ఆయన మంగళవారం కన్నుమూశారు. తన నటనతో ఇప్పటికే మంచి క్రేజ్ సొంతం చేసుకున్న ప్రదీప్ సింగ్ రావత్ మరణం పట్ల అనేక మంది సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు. 1952లో దిల్లీలో జన్మించిన ప్రదీప్ సింగ్ రావత్, తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళతోపాటు ఇతర భాషల్లో యాక్ట్ చేశారు. అలాగే కొన్ని దూరదర్శన్ టీవీ సీరియల్స్‌లో కూడా నటించారు. కెరీర్ తొలి రోజుల్లో ఎక్కువగా విలన్‌గా నటించిన ప్రదీప్ రావత్, ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా చేశారు. 1985లోనే ప్రదీప్ రావత్ సినీ ప్రయాణం మొదలైంది. బాలీవుడ్‌లో రాజ్ బబ్బర్ ఐత్ బార్ సినిమాలో తొలిసారి ఓ చిన్న పాత్రలో కనిపించారు ప్రదీప్ రావత్. ఆ తర్వాత చాలా సినిమాల్లో నటిస్తూ వచ్చినా అక్కడ అనుకున్న రేంజ్‌లో పేరు సంపాదించలేకపోయారు. కొన్ని సినిమాల్లో మాత్రమే ఆడియన్స్ను గుర్తుండిపోయే రోల్స్ దక్కాయి. తెలుగులో నితిన్ – రాజమౌళి సై (2004) మూవీతో ఆయన టాలీవుడ్ జర్నీ ప్రారంభమైంది. భిక్షూ యాదవ్‌గా ఆయన పండించిన విలనిజానికి అద్భుతమైన స్పందన వచ్చింది. ఆ తర్వాత వరుసగా తెలుగులో వరుస అవకాశాలు అందుకున్నారు. భద్ర, అందరివాడు, ఛత్రపతి, లక్ష్మి, స్టాలిన్, దేశముదురు, యోగి, జగడం, గజిని, మస్కా, ఓయ్, రెబల్, నాయక్, బాద్షా, వన్ నేనొక్కడినే, అల్లుడు శీను, నేను శైలజ, సరైనోడు, నేనే రాజు నేనే మంత్రి, జై లవ కుశ, వాల్తేరు వీరయ్య తదితర టాలీవుడ్ సినిమాల్లో నటించి అందరినీ ఆకట్టుకున్నారు. చివరగా 2026 మే 1వ తేదీన రిలీజ్ అయిన గాయపడ్డ సింహం మూవీలో కనిపించారు. అయితే తన కెరీర్‌లో ఫిల్మ్ ఫేర్ బెస్ట్ విలన్, సంతోషం బెస్ట్ విలన్, నంది అవార్డులు అందుకున్నారు ప్రదీప్ సింగ్ రావత్.

కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది

బీఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ.. వరద కాలువలోని రాంపూర్, రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ తెలంగాణ రైతుకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా, ఈ నీటిని తమ పొలాల్లో చూస్తున్న తెలంగాణ రైతన్నలకు నిజాలేమిటో తెలుసని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ఆరోపణలు తిప్పికొట్టారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం జలాలు ఎదురెక్కుతున్న వీడియోను షేర్ చేశారు.

సిఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత ముఖ్యం

బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు4 (వార్త వేదిక సూర్య):

కస్టమ్ మిల్లింగ్ రైస్ వ్యవస్థపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక సవిక్ష నిర్వహించారు. సీఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత, సాంకేతిక సంస్కరణలపై చర్చించారు. గత 10'12 ఏళ్లుగా సీఎంఆర్‌లో జరిగిన వ్యవహారాలపై లోతుగా పరిశీలన చేపట్టారు. ప్రభుత్వానికి సీఎంఆర్ బకాయిలు చెల్లించని డిఫాల్టర్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం. బకాయిల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఇప్పటివరకు నిర్వహించిన విజిలెన్స్ దాడులు, నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. జిల్లాల వారీగా రైస్ మిల్లర్ల పనితీరు, సీఎంఆర్ బకాయిల పరిస్థితి, డిఫాల్టర్ల వివరాలపై అధికారులు నివేదికలు సమర్పించారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కొత్త వ్యూహాలను రూపొందించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి పౌర సరఫరాల శాఖ, విజిలెన్స్, లీగల్ విభాగాల ఉన్నతాధికారులకు సమావేశానికి హాజరుకావాలని ఆదేశాలు జారీ అయ్యాయి. రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ నిధుల రక్షణెళి ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

17 నుంచి సీఎం రేవంత్ విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పెంపొందించడం, క్రీడారంగాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన చేపట్టనున్నారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు విదేశీ పర్యటన చేయనున్నారు. హైదరాబాద్ నుంచి ముందుగా యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)కు, అక్కడి నుంచి అమెరికాకు సీఎం వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి సలహాదారు కె.రామకృష్ణారావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఆయా దేశాల్లో ప్రభుత్వ, విద్యా, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులతో సమావేశాలు నిర్వహించి తెలంగాణ అభివృద్ధికి అవసరమైన సహకారంపై చర్చించనున్నారు. యూకే, అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ముఖ్యమంత్రి సందర్శించనున్నారు. తెలంగాణలో ఉన్నత విద్యను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లే దిశగా విద్యాసంస్థల ప్రతినిధులతో సమావేశమై పరస్పర అవగాహన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశాలున్నాయి. ఇప్పటికే కొన్ని విదేశీ విశ్వవిద్యాలయాలు తెలంగాణలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో, మరిన్ని ప్రముఖ సంస్థలను రాష్ట్రానికి ఆహ్వానించే ప్రయత్నాలు జరగనున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటైన నేపథ్యంలో, అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థలను తెలంగాణకు తీసుకురావడంపై కూడా ఈ పర్యటనలో ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు ఆధునిక శిక్షణ అందించే విధంగా విదేశీ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ యువత ఒలింపిక్స్ సహా అంతర్జాతీయ క్రీడల్లో పతకాలు సాధించాలని రేవంత్ రెడ్డి పలు మార్లు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో యూకే, అమెరికాలోని ప్రముఖ క్రీడా అకాడమీలు, శిక్షణా కేంద్రాలను సందర్శించి అక్కడ అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయనున్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా మౌలిక వసతులు, శిక్షణా వ్యవస్థలను అభివృద్ధి చేసే అంశాలపై నిపుణులతో చర్చించే అవకాశముంది. ఈ విదేశీ పర్యటన ద్వారా విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడా రంగాల్లో తెలంగాణకు ప్రపంచస్థాయి భాగస్వామ్యాలను తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు, ప్రముఖ విశ్వవిద్యాలయాల సహకారం, ఆధునిక శిక్షణా విధానాల అమలు ద్వారా రాష్ట్ర యువతకు కొత్త అవకాశాలు కల్పించడంతో పాటు తెలంగాణను విద్యా, నైపుణ్యాలు, క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ పర్యటన కీలకంగా మారే అవకాశం ఉంది.

పకడ్బందీగా పోలీస్ నియామకాలు

హైదరాబాద్, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశిం చారు. పోలీస్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 7,437 పోస్టుల భర్తీ ప్రక్రియపై నిఘా వర్గాలు ముఖ్యమంత్రికి కీలక సమాచారం అందించా యి. నియామక ప్రక్రియకు ఎలాగైనా భంగం కలిగించాలని కొన్ని రాజకీయ పార్టీలతో పాటు ఇతర శక్తులు రకరకాల ప్రయత్నాలు చేస్తున్న ట్టు నిఘా వర్గాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకె ళ్లాయి. ఈ నేపథ్యంలో డిజిపి సీవీ ఆనంద్‌తో పాటు ప్రభుత్వ, పోలీస్ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి అత్యవసర సమావేశం నిర్వహిం చారు. ఇటీవల విడుదలైన నోటిఫికేషన్‌కు సం బంధించి నియామక ప్రక్రియను పకడ్బందీగా, పూర్తి పాదర్శకంగా నిర్వహించాలని ఆదేశిం చారు. నియమ నిబంధనలను అనుసరించి ఎ లాంటి లోపాలకు ఆస్కారం లేకుండా చూడాల ని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాతో పాటు అన్ని ప్రక్రియల లో అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. పరీక్ష కేంద్రాల భద్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ముఖ్యంగా కోచింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. నియామక పరీక్షల నిర్వ హణపై సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ఎలాంటి దుష్ప్రచారం జరగ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగా లు ఇప్పిస్తామని మోసం చేసే దళారులు, నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా అకౌంట్లపై సైబర్ క్రైమ్ విభాగంతో ప్రత్యేక నిఘా ఏర్పా టు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహ ణ పూర్తయ్యే వరకు సైబర్ సెక్యూరిటీ, ఇంటె లిజెన్స్ విభాగం పూర్తి అప్రమత్తంగా వ్యవహ రించాలని ఆదేశించారు. ఈ అత్యవసర సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్ ఐపిఎస్, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ వి.వి.శ్రీనివాస రావు, నగర సీపీ వీసీ సజ్జనార్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రజలు తెలుసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

రిపోర్టులు ప్రజలకు తెలియజేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం. ఉమ్మడి ఏపీలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉండేది. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104, ఏపీలో తలసరి ఆదాయం రూ. 93,903. ఈ పరిస్థితుల నుంచి సీఏజీఆర్ 13.5 శాతం వృద్ధి స్థాయికి చేరాం. 2019'24 మధ్య జీఎస్‌డీపీ వృద్ధిరేటు 3.18 శాతం తగ్గింది. వృద్ధిరేటు తగ్గడంతో రూ.6.94లక్షల కోట్ల నష్టం జరిగింద న్నారు. కూటమి ప్రభుత్వం బాగా పనిచేస్తుందనేం దుకు భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం నిదర్శనం అన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహర ణ అని అన్నారు. భవిష్యత్తు అనుసంధానానికి అంత ర్జాతీయ గేట్‌వేగా తయారు చేశాం. రెండు తెలుగు రాష్ట్రాలు కూడా నేనే అభివృద్ధి చేశా. సమైక్యాం ధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశాం. పాలన బాగుంటే దాని ఫలితాలు ప్రజా జీవితంలో ప్రస్ఫుటం అవుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. బీసీ, మైనార్టీలకు పెద్ద ఎత్తున సంక్షేమ ర్యక్రమాలు అమలు చేస్తున్నాం. కేంద్రం నుంచి వచ్చే నిధులతో నూ పథకాలు కొనసాగిస్తున్నాం. రైల్వే, రహదారుల కోసం కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోంది. మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు చేపట్టాం. 97 శాతం మహిళా సం ఘాలు బ్యాంకు రుణాలు వినియోగించు కుంటున్నాయి. పెట్టుబడుల ఆకర్షణకు 28 నూతన పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చా. 23 లక్షల కోట్ల ఎంఓయలు చేసుకున్నాం. దేశంలోనే పీపీపీ ప్రాజెక్టుల అమలులో ఏపీదే అగ్రస్థానం. ప్రజలకు అందుతున్న సేవలపై ప్రజాభిప్రాయం తీసుకుంటు న్నాం. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతు న్నాం. ఏఐని ఉపయోగించి మెరుగైన సేవలందించే పని పెద్ద ఎత్తున చేస్తున్నాం. గొడవలు పడితే సా ధించేది ఏవి ఉండదు. కష్టపడి పనిచేస్తే ఫలితం ప దిరెట్లు ఉంటుందని సీఎం వివరించారు. 2024లో ఎవరూ ఊహించని విజయం సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రజెంటేషన్ బాధ్యత గల ప్రభుత్వం ఇచ్చే నివేదిక అని చెప్పుకొచ్చారు. సమర్థవంతంగా ప్రభుత్వాలు పనిచేసి.. గవర్నెన్స్ బాగుంటే ప్రజలపై ప్రభావం ఉంటుందన్నారు. 2024లో ఒక సైలెంట్ రివల్యూ షన్ ప్రజల్లో వచ్చిందన్నారు. 1982, 1994, తాజా గా 2024లో ఇలాంటి ఫలితాలు చూశామన్నారు. 2024లో 94శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని... అది ఊహించని విప్లవమని తెలిపారు. రాష్ట్రవిభజన తరువాత ఏపీ వ్యవసాయాధారిత రాష్ట్రంగా అయి పోయిందని.. 58 శాతం ప్రజలకు 46 శాతం మాత్ర మే వనరులు దక్కాయన్నారు. రెండు రాష్ట్రాలను ఉమ్మడిగా అభివృద్ధి చేశామని చెప్పారు. జగన్ హయాంలో ఏపీలో విధ్వంసం జరిగిందని.. దీనివల్ల రాష్ట్ర ఆదాయం పడిపోయిందని సీఎం విమర్శించా రు. ఎక్కడ చూసినా పాలన దెబ్బతిన్నదని... అధికా రులలో కూడా నైతిక స్థైర్యం దెబ్బతిన్నట్లు తెలిపారు. ఓ వ్యక్తి డామేజ్ అయితే పర్వాలేదని.. బ్రాండ్ పోతే చాలా కష్టమన్నారు. ఆనాడు ఏపీ నుంచి పరిశ్ర మలు వెళ్లిపోయాయన్నారు. ఎన్డీఏ వచ్చాక రివైవల్, రీబిల్డ్ స్టార్ట్ చేశామని తెలిపారు. బ్రాండ్ ఆంధ్రా రివైవ్ అయితే మిగిలినవి అన్ని ఆటోమేటిగ్‌గా రివైవ్ చేయగలమని వివరించారు. విభజన తరువాత 5 ఏళ్లలో 13.5శాతం వృద్ధి సాధించినట్లు చెప్పుకొ చ్చారు. ఇదే వృద్ధి కొనసాగి ఉండి ఉంటే ఏపీ పరిస్థి తి మరోలా ఉండేదన్నారు. 2023'24లో ఏపీకి జీరో డెట్ సస్టెనబిలిటీ అని నీతి అయోగ్ చెప్పిందని.. దీనికి కారణం క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పెట్టకపోవ డమే అని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను మార్టిగేజ్ చేశారని.. లిక్కర్ భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారని మండిపడ్డారు. అప్పుల రేట్ ఆఫ్ ఇంట్రస్ట్ భారీగా పెంచేశారని... దీంతో అప్పుపుట్ట కపోవడంతో కేంద్ర పథకాలను డైవర్ట్ చేశారని ఆరో పించారు. రూ.48616 కోట్ల పెండింగ్ బిల్లులను రూ.29,259 కోట్లకు చెల్లించి తగ్గించగలిగామన్నా రు. 86 కేంద్రప్రాయోజిత పథకాలను రివైవ్ చేశా మన్నారు. రూ.45,138 కోట్లను కేంద్ర ప్రయోజిత పథకాలు కింద ఖర్చు చేయగలిగామని తెలిపారు. స్థానిక సంస్థలకు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు వచ్చినా వాటిని మళ్లించారని.. వాటిని కూడా సరిచేసినట్లు సీఎం తెలిపారు. ఇప్పటివరకూ రూ.49,401కోట్లు సంక్షేమంపై ఖర్చు చేశామన్నారు. మెగా డీఎస్సీ విషయంలో కోడిగుడ్లపై ఈకలు పీకుతున్నారంటూ మండిపడ్డారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయిం పుల్లో ప్రాధాన్యం కల్పించామన్నారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఐకమత్యత ద్వారానే సంపూర్ణ అభివృద్ధి

చౌటుప్పల్, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

ప్రజలు ఐక్యమత్యంగా ఉండడం ద్వారానే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్యోతి ప్రజ్వలన ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇలాంటి విభేదాలు లేకుండా ప్రజలంతా కలిసిమెలిసి ఉండడంతో కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవ చ్చని పేర్కొన్నారు చేయి చేయి కలుపుదాం అభివృద్ధి సాధించుకుందాం అనే నినాదంతో ఏర్పడిన విద్యానగర్ కాలనీ ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలు స్తుందని కొనియాడారు మున్సిపాలిటీకే ఆదర్శంగా నిలుస్తున్న విద్యానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటిని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాల నీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ముత్యాల హన్మంత రెడ్డి, కౌన్సిలర్ పాక చిరంజీవి, కాలనీ గౌరవ అధ్య క్షుడు మండల్ సుభాష్ చంద్ర చారి, ప్రధాన కార్యదర్శి వనం రాజు, కోశాధికారి ముటుకుల్లోజు సదానంద చారి, ప్రతినిధులు ఢిల్లీ శంకర్ రెడ్డి, చిరందాసు ధనుంజయ, ముటుకుల్లోజు ప్రభాకరా చారి,బొడ్డు సంజీవరెడ్డి, సందగళ్ళ నాగరాజుగౌడ్, కొంపల్లి వెంకటరెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, దా సోజు సంపూర్ణ చారి, వీసం నరసింహారెడ్డి, కొయ్యడ వెంకన్న, దండెం సత్తిరెడ్డి, గుంటోజు జంగయ్య చారి, వీరమల్ల సూర్యనారాయణ, కొర్పురి గోపాల్ ,నల్లమల పూర్ణచంద్రరావు, బొబ్బిళ్ళ దనేష్ కుమా ర్, ఆందోజు నాగభూషణ చారి, ముటుకుల్లోజు అశోక్ కుమార్, సూరోజు సత్యనారాయణ, కర్నాటి శ్యాం ప్రసాద్, కొత్త వెంకటేశం, జిల్లా బిక్షం, పిల్లలమర్రి దామోదర్, బొంగు మహేష్ ,బైరు కృష్ణ, ఉడుగు అశోక్ కుమార్, కొలను ప్రమోద్, ఉయ్యాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మసాలాలకు కల్తీ ఘాటు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ 'ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మ సాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పు కొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసు కున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసా లాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మ సాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగి స్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నుల కుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపా రు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్ర పిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరిం చారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ' ఈంT ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నా రు. 202 ఎఫఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహా రాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అను మానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు టీ–ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

(మొదటి పేజీ తరువాయి)

కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రావిణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్ బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూ చించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

అగమ్యగోచరంగా ప్రభుత్వాస్పత్రులు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో Vఖ పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభు త్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు. దాదాపు మడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. దీం తో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలి పారు. రోలడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవ డం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్య లతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

తమిళనాట రాజకీయ రచ్చ..

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఆయనను చెన్నైలోని నివాసం నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్య ను సవాల్ చేస్తూ డీఎంకే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా, విచారణ అనంతరం ఉదయనిధిని విడుదల చేయాలని, తదు పరి విచారణ వరకు బలవంతపు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశించింది. కావేరీ జలాల అంశం ప్రస్తుతం తమిళనాడులో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో తంజావూరులో జరిగి న నిరసన ప్రదర్శనలో నటి త్రిషను ఉద్దేశించి డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యా యి. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఉదయని ధిని అరెస్ట్ చేశారు. విచారణ నిమిత్తం ఆయనను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కావేరీ నదీ జలాల అంశంపై సోమవారం జరిగిన నిరసన ప్రదర్శనలో ఉదయనిధి మాట్లాడుతూ.. విజయ్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. డెల్టా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆయన ప్రసంగిస్తోన్న సమయంలో పలువురు కార్యకర్తలు త్రిష, త్రిష అంటూ నినా దాలు చేశారు. ఆ నినాదాల మధ్యనే తన ప్రసంగాన్ని కొనసా గించిన ఉదయనిధి పరోక్షంగా నటి ప్రస్తావన తెచ్చారు. ఆమె గురించి ద్వందార్థం ధ్వనించేలా అనుచితంగా మ

రంగారెడ్డి

శిశువు ఆరోగ్యానికి తల్లిపాలే అమృతం

- ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ

- మార్కండేయ నగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

రాజేంద్రనగర్, ఆగస్టు 04 (వార్త వేదిక సూర్య) :

కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ రత్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ, తల్లిపాలే శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమృతమని, పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. తొలి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం పోషకాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను అందించడమే కాకుండా, వ్యాధి నిరోధక శక్తిని పెంచి అనేక అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని వివరించారు. గర్భిణీలు గర్భధారణ సమయంలోనే సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రసవానంతరం తల్లిపాలను నిర్లక్ష్యం చేయకుండా శిశువుకు అందించడం ప్రతి కుటుంబ బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సమాజంలో మరింత అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదప డతాయని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కనకవ్వ, అనిత, మాధవి, గర్భిణీలు, బాలింతలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ఘనంగా ఆషాఢ బోనాల వేడుకలు

రాజేంద్రనగర్, ఆగస్టు 04 (వార్త వేదిక సూర్య) :

రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ఆషాఢ మాస బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ మహిళా సిబ్బంది అమ్మవారికి బోనాలు సమర్పించి, వడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు సురేందర్ రెడ్డి, మల్లయ్య, ఏఎంసీతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

మహేశ్వరం ఎంపీడీఓ శారదమ్మ

గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

మహేశ్వరం, ఆగస్టు 04, వార్త వేదిక సూర్య

మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అధ్యక్షతన ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల దినోత్సవాన్ని పురస్కరించుకొని తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి గా మహేశ్వరం ఎంపీడీవో శ్శారదమ్మ ఎంపీడీఓ పాల్గొన్నారు.అనంతరము గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు మహిళల మహిళలతో కలిసి తల్లి పాల ప్రాముఖ్యత, శిశువులకు అన్నప్రాశన, చిన్నారులకు అక్షరాభ్యాసం మరియు మహిళల భద్రత అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ జొరల రమేశ్

వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టామ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, సూపర్ వైజర్ జయమ్మ ,వైద్య బృంధము, పంచాయతి కార్యదర్శి సుజాత,అంగన్ వాడి టీచర్లు ,ఆశ కార్యకర్తలు, చిన్న పిల్లల తల్లులు ,గర్భిణీలు , బాలింతలు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గంగారం గ్రామంలో తల్లిపాలు వారోత్సవాలు

గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్

మహేశ్వరం, ఆగస్టు 04, వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండలం గంగారం గ్రామ పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో ఏటా ఆగస్టు 1 నుండి 7వ తారీకు వరకు తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తూ తల్లిపాల ప్రముఖత ఆరోగ్య నిరోధక శక్తి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దీర్ఘకాలిక ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరుగుతుందని అంగన్వాడీ మండల సూపర్వైజర్ విద్యావతి తెలిపారు.పుట్టిన మొదటి రోజు గంటలోనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా నవజాతి శిశు మరణాలు తగ్గించవచ్చు అని దీనిపై సామాజిక అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.అమ్మ పాలు అమృతమైనదని ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్,ఉప సర్పంచ్ మహేందర్,వార్డ్ మెంబర్స్ ఏం మోహన్, ఏం రవి, ఏం శ్రీనివాస్,ఏం భాస్కర్, అంగన్వాడీ మండల సూపర్వైజర్ విద్యావతి, అంగన్వాడీ టీచర్స్ అనిత,స్కూల్ టీచర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సంఘవ్యతిరేక కార్యకలాపాలు నివారించాలి

ఆదిభట్ల సిఐ రమేష్ కు వినతిపత్రం అందజేసిన

డీవైఎఫ్ఐ మహేశ్వరం మండల కార్యదర్శి మునగని ప్రశాంత్

ఎస్ఎఫ్ఐ మహేశ్వరం మండల అధ్యక్షుడు మునగని వంశీ

సీఐటీయూ మహేశ్వరం మండల కార్యదర్శి ఏర్పుల శేఖర్

మహేశ్వరం, ఆగస్టు 04, వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండలం రావిరాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సంఘవ్యతిరేక కార్యకలాపాలు నివారించి, రాత్రిపూట పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ మహేశ్వరం మండల కార్యదర్శి మునగని ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ మహేశ్వరం మండల అధ్యక్షుడు మునగని వంశీ, సీఐటీయూ మహేశ్వరం మండల కార్యదర్శి ఏర్పుల శేఖర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ ఆదిభట్ల సిఐ రమేష్ కు వినతిపత్రం అందజేశారు. మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి వేళల్లో మద్యం సేవించడం, మద్యం సీసాలు మరియు కిటికీలు పగులగొట్టడం, అసభ్యకరంగా గోడలపై రాయడం, మలవిసర్జన చేయడం, తరగతి గది తలుపులపై పాన్ ఉమ్మివేయడం, నీటి కుళాయిలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. దీనివల్ల పాఠశాల వాతావరణం కలుషితమై విద్యార్థుల చదువుకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఈ సంఘటనలపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, పాఠశాల వద్ద రాత్రిపూట పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని సి ఐ ని కోరారు.

ఓట్లు గల్లంతు కాకుండా అప్రమత్తంగా ఉండాలి

బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 04(వార్త వేదిక సూర్య)

అర్హులు ఓట్లు గల్లంతు కాకుండా అప్రమత్తంగా ఉండాలని బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని జరగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ...ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన దరఖాస్తులను స్వీకరించి, వాటిని త్వరితగతిన ఎన్నికల అధికారులకు పంపిస్తున్నారు. ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎన్నికల శాఖ అధికారులు, బీఎల్ఓలు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ పారదర్శకమైన ఓటరు జాబితా తయారీకి కృషి చేస్తున్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా సహకరించి అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయనా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, శీలం సాయి యాదవ్, పాక సాయి, కొండ కిషోర్, బంపర్ క్రాంతి, యాద క్రాంతి పాల్గొన్నారు.

బోనాల ఏర్పాట్లను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, ఆగస్టు 04(వార్త వేదిక సూర్య)

సీతాఫలమండి ప్రాంతంలో రానున్న బోనాల మహోత్సవాలను పురస్కరించుకుని జరుగుతున్న విద్యుత్ లైట్ల ఏర్పాట్లను మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మంగళవారం పరిశీలించారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె తెలిపారు.అలాగే అనంతరం బ్రాహ్మణ బస్తీలో భారీ చెట్టు కొమ్మ విరిగి రోడ్డుకు అడ్డంగా పడటంతో స్థానికులకు తీవ్ర అసౌకర్యం ఏర్పడిన విషయం తెలుసుకున్న డాక్టర్ హేమ సామల వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంబంధిత హైడ్రా సిబ్బందికి సమాచారం అందించి చెట్టు కొమ్మను తొలగించే పనులను వేగవంతం చేయించారు.అలాగే విద్యుత్ సరఫరా పూర్తిగా పునరుద్ధరించబడే వరకు అక్కడే ఉండి పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏఈ రాజేష్ ఏడీఈ రమణ డీఈ బ్రహ్మానందం పాల్గొన్నారు.

జాతీయ చేనేత దినోత్సవ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన అధ్యక్షులు - మంద జగన్

జాతీయ చేనేత అధ్యక్షులు - డాక్టర్ చిక్క దేవదాసు

సికింద్రాబాద్, ఆగస్టు 04 (వార్త వేదిక సూర్య)

సికింద్రాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 7న జరగనున్న జాతీయ చేనేత దినోత్సవ వాల్ పోస్టర్ ను సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ ఆవిష్కరించారు. అనంతరం ఈ సమావేశంలో కార్యక్రమ విజయవంతానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు, అతిథుల ఆహ్వానం, సభ నిర్వహణ, వేదిక అలంకరణ, సభ్యుల బాధ్యతల విభజన, ప్రచార కార్యక్రమాలు, స్వాగత ఏర్పాట్లు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి కార్యాచరణను ఖరారు చేశారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ...సంఘం సభ్యులంతా ఐకమత్యంతో ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సమాజ గౌరవాన్ని మరింత పెంపొందించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని నాయకులు పిలుపునిచ్చారు. అదేవిధంగా జాతీయ చేనేత దినోత్సవం కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాకుండా, దేశ చేనేత కళాకారుల కృషిని గుర్తు చేసుకునే గౌరవప్రదమైన సందర్భంగా నిలుస్తుందని సంఘం నాయకులు పేర్కొన్నారు. పద్మశాలి సమాజం చేనేత రంగానికి అందించిన విశిష్ట సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంద వెంకటస్వామి, వైట్ల వెంకట్రాజ్, బొమ్మ నరేందర్, మంద ఈశ్వర్, పెండం మనోహర్, చింతకింది మల్లేష్, భోగ సంజీవ్ కుమార్, స్వర్గం బాబురావు, మంద మురళి, ఆమంచ మార్కండేయ, చెరుపల్లి సంజీవ్ కుమార్, ఆనందాస్ కరుణాకర్, ఒగ్గు శ్రీధర్, గబ్బెట రాజు, ఆమంచ రాము, కర్నాటి ఆనంద్, తౌటం సతీష్, తిరుమల రవి, శామల శివకుమార్, పులి శివ, తిరుమల సంతోష్ , వల్లపు మురళి , బత్తుల లవ కుమార్, పాపయ్య, శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సి, ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రధాన కార్యదర్శిగా ఉండిటి సచిన్

సికింద్రాబాద్, ఆగస్టు 04 (వార్త వేదిక సూర్య)

ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రధాన కార్యదర్శిగా బౌద్ధనగర్ డివిజన్ కి చెందిన ఉండిటి సచిన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ.. మంద జగన్ నాయకత్వంలో సమాజ సేవ, సంఘ అభివృద్ధి బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన అధ్యక్షులు మంద జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ కార్తీక్‌రెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్టు 04 (వార్త వేదిక సూర్య) :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వివిధ దేవాలయాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఘటాల ఊరేగింపులో భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కాలనీ అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, కార్తీక్ రెడ్డి నాయకత్వంలో డివిజన్‌లో బోనాల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్, పార్టీ సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్, రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, కార్మిక శాఖ విభాగ్ అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను, ప్రవీణ్, మైసి రెడ్డి, వెంకటరమణ, సునీల్, మహేష్, సమ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అఖిల్, నిఖిల్, నితిన్, చిరు, పవన్, అనిల్, చిన్న, కొన్నీ, సోను, దీపు, గాంధీ, చింటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 77
బుధవారం
05 ఆగష్టు 2026

కబ్జా ఆరోపణలు అవాస్తవం

అసలు ఆక్రమణదారులను గుర్తించాలి

పత్రికా కథనాన్ని ఖండించిన దూదిపాల రజిత

దేవరకొండ ఆగస్టు 4, (వార్త వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి మండలంలోని చింతకుంట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ సీలింగ్ భూమిపై ఇటీవల దినపత్రికలో ప్రచురితమైన వార్తలో తనపై వచ్చిన కబ్జా ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని దూదిపాల రజిత స్పష్టం చేశారు. ఈ మేరకు మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో)కు ఆమె వినతిపత్రం సమర్పించారు.తన పేరు మీద ఉన్న పట్టా భూమిని తాము ఎలాంటి అక్రమ కబ్జా చేయలేదని, తమ అత్త దూదిపాల రుక్మిణి పేరు మీద ఉన్న భూమిని కుటుంబ సభ్యులందరి సమ్మతితోనే తమ పేరుకు బదిలీ చేసుకున్నామని తెలిపారు. ఆ భూమి పూర్వీకుల ఆస్తిగా భావించి మాత్రమే ఈ ప్రక్రియ జరిగిందని, ప్రభుత్వ భూమిని ఆక్రమించే ఉద్దేశం ఎప్పుడూ లేదన్నారు.గతంలో ఆ ప్రాంతంలో నీరు లేని సమయంలో మ కుటుంబ పెద్దలు మా మామ గారి తండ్రి దూదిపాల నారాయణరెడ్డి వారి సతీమణి బుచ్చమ్మ,దూదిపాల పాపిరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి,దుదిపాల సునంద భర్త పాపి రెడ్డి ,దుదిపాల సుమతమ్మ భర్త మధుసూదన్ రెడ్డి గారి దహన సంస్కారాలు అదే ప్రాంతంలో నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం అక్కడ నీరు చేరడంతో ప్రస్తుతం ఆ ప్రాంతంలో దహన సంస్కారాలు నిర్వహించడం లేదని వివరించారు.ప్రభుత్వ సీలింగ్ భూమిగా తేలితే సర్వే నంబర్--



12లో ఉన్న 23 ఎకరాల 17 గుంటల భూమిని సమగ్రంగా సర్వే నిర్వహించి, హద్దులు నిర్ణయించి, ప్రస్తుతం కబ్జాలో ఉన్న అసలు వ్యక్తులను గుర్తించి వారికి నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఆర్వోను కోరారు. ఆ భూమిని పరిరక్షించి గ్రామ ప్రజల ప్రయోజనాలకు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, దూదిపాల రుక్మిణి పేరుపై ఉన్న పట్టా రికార్డులు చెల్లుబాటు కాకపోతే వాటిని తొలగించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో విచారణకు తమవంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం వాస్తవాలను వెలికితీసి నిజమైన కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు

మండలంలో ఫెర్టిలైజర్ షాపులలో

ఆగస్టు04వనపర్తి(వార్తా వేదిక సూర్య) :

పానగల్ మండల కేంద్రంతో పాటు మల్లాయిపల్లి, రాయనిపల్లి, బుసిరెడ్డిపల్లి గ్రామాలలో ఫెర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయ మండల, జిల్లా అధికారులు తనిఖీ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఖీఖీూ - యాప్ ఈనెల 13 నుంచి వనపర్తి జిల్లాలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రౌండ్ స్టాక్, జ్యూూ మెషిన్ స్టాక్ ను అధికారులు పరిశీలించారు. నకిలీ ణూ్రా, పెస్టిసైడ్లు, ఎరువులను తెలియని వ్యక్తుల వద్ద కొని మోసపోకూడదని తెలిపారు.

20 ఏళ్ల నిబద్ధత - విధుల్లోనే ఆఖరి

ఆగస్టు04వనపర్తి(వార్తా వేదిక సూర్య) :

పేబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకే దగ్గర గత 20ఏళ్లుగా కాంట్రాక్ట్ బేసిస్ పై వాచ్మెన్గా విధులు నిర్వహిస్తున్న ముజీప్ మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఎన్నో ఏళ్లుగా నిబద్ధతతో ఆసుపత్రికి కాపలా కాస్తున్న ముజీప్కు విధుల్లో ఉండగా ఒక్కసారిగా గుండె నొప్పి వచ్చి అక్కడికక్కడే కుప్పకూలారు. ఆయన మృతి పట్ల ూనజ సిబ్బంది, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

జూరాలకు గంట గంటకు పెరుగుతున్న వరద ఉధృతి

ఆగస్టు04వనపర్తి(వార్తా వేదిక సూర్య) :

33 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల రెండు లక్షల 50 వేల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో ,ఔట్ ఫ్లో - 2 లక్షల 55 వేల క్యూసెక్కులు భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకాల కు నీటివిడుదల చేశారు

సీఎం ప్రజావాణిలో కొత్తగా మీ-సేవా కేంద్రం

ఆగస్టు04వనపర్తి(వార్తా వేదిక సూర్య) :

సీఎం ప్రజావాణిలో కొత్తగా ఏర్పాటు చేసిన మీ-సేవా కేంద్రాన్ని సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ ఆఫీసర్ కే. విద్యాసాగర్, మీ- సేవా డైరెక్టర్ రవి కిరణ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. సీఎం ప్రజావాణికి రాష్ట్రవ్యాప్తంగా వచ్చే దరఖాస్తుదారులకు వివిధ అంశాలపై సేవలు అందించేందుకు ఉద్దేశించి మీ- సేవా కేంద్రాన్ని నూతనంగా ఏర్పాటు చేశారు.

ఆడబిడ్డల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్
- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

దేవరకొండ ఆగస్టు 4 (వార్తా వేదిక సూర్య):-

దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.27,03,132 విలువైన కల్యాణ లక్ష్మి చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సంబంధిత అధికారులతో కలిసి పంపిణీ చేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై వివాహ సమయంలో పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు

కల్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించడం వల్ల కుటుంబాలకు ఎంతో ఊరట లభిస్తోందన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సహాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు మూల సూత్రమని ఎమ్మెల్యే అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన వారు తప్పకుండా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సహాయాన్ని పొందాలని ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారు

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు, గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, జరుపుల శంకర్, సంబంధిత శాఖ అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

27 గ్రామపంచాయతీల బంజారాలను ఏకం చేసిన శీతలా భవాని ఉత్సవం

దేవరకొండ ఆగస్టు 04, (వార్త వేదిక సూర్య):-

మల్లేపల్లి మండల కేంద్రంలోని మల్లెల గుట్టపై ఉన్న బంజారా భవన్ సమీపంలో బంజారా సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే శీతలా భవాని పండుగ ఘనంగా జరిగింది. బంజారా సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే ఈ వేడుకలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్, మల్లేపల్లి ఎంఈఓ నాగేశ్వరరావు, ఇన్కమ్ ట్యాక్స్ అధికారి దాస్య నాయక్ హాజరై శీతలా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బంజారా సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.మల్లేపల్లి మండల పరిధిలోని 27 గ్రామపంచాయతీలకు చెందిన తండాల నుంచి బంజారా నాయకులు, గ్రామ పెద్దలు, భగోజీలు, ఉద్యోగ సంఘాల నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా ఒకే వేదికపైకి చేరి ఐక్యతను చాటారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు, యువత, చిన్నారులు పాల్గొని బంజారా జానపద సంస్కృతిని ప్రతిబింబించే విధంగా పండుగను మరింత శోభాయమానం చేశారు.శీతలా భవాని పండుగ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక వేడుక మాత్రమే

కాకుండా, వారి చరిత్ర, సంస్కృతి, ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పెద్దలు తెలిపారు. ప్రతి ఏడాది నిర్వహించే ఈ పండుగ బంజారా సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ వేడుక బంజారా సంస్కృతి వైభవాన్ని, వారి ఐక్యతను మరోసారి చాటిచెప్పే మహోత్సవంగా నిలిచింది. మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శీతలా భవాని అమ్మవారి ఆశీస్సులు పొందారు

నల్లగొండ

విద్యార్థులు చిన్నతనం నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

షీ టీం హెడ్ కానిస్టేబుల్ నర్సింహ

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 4 (వార్తా వేదిక సూర్య)

విద్యార్థులు చిన్నతనం నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఈవ్‌టీజింగ్, మహిళలపై వేధింపులు చట్టరీత్యా నేరమని షీ టీం హెడ్ కానిస్టేబుల్ నర్సింహ స్పష్టం చేశారు. నల్గొండ పట్టణంలోని పద్మానగర్ లో ఉన్న మిర్యాల కమలమ్మ, వెంకటేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో షీ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, ఆన్‌లైన్‌లో అపరిచితులతో స్నేహం చేయవద్దని, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు ఎవరితోను పంచుకోవద్దని సూచించారు. మహిళలు, బాలికల రక్షణకు షీటీం ఎల్లవేళలా అండగా ఉంటుందని, బాలికలు, మహిళల పట్ల ఎవరైనా అసభ్యకర రీతిలో ప్రవర్తించినా నేరుగా షీటీంను సంప్రదించవచ్చని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, బాలల రక్షణ పై ఆటపాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. ఉష, షీ టీం కానిస్టేబుల్ రమేష్, పోలీస్ కళా బృందం సభ్యులు పురుషోత్తం, మురళి, కవిత, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, నరేష్, అనిల్, ఖలీమ్మొద్దీన్, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవం

ఆగస్టు04వనపర్తి(వార్తా వేదిక సూర్య) :

కొప్పునూరు గ్రామంలో సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవం నిర్వహించడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు మరియు తల్లులకు, తల్లిపాలపై అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు జాగ్రత్తలు తీసుకోవాలని వివరిస్తూ ఈ కార్యక్రమంలో, పంచాయతీ సెక్రెటరీ నాగరాజు ,అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు,మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

యాదిరెడ్డిపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలి

బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్

నాగర్ కర్నూల్ ఆగస్టు 04 (వార్త వేదిక సూర్య) :

నాగర్ కర్నూల్ జిల్లా నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం గత సంవత్సరం యాదిరెడ్డిపల్లి రావడం లేదు ఆ గ్రామం నుంచి సుమారు 30 మంది విద్యార్థులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నడుచుకుంటూ పాఠశాలకు వెళ్తున్నారని బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు . వర్షాకాలం కావడంతో విద్యార్థులు ఉదయం సాయంత్రం వర్షంలో తడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందని . సాయంత్రం వేళల్లో రోడ్లపై విష పురుగులు తిరిగే అవకాశం ఉంది అలాగే శీతాకాలంలో త్వరగా చీకటి పడటంతో అమ్మాయిలు, వాళ్ల తల్లిదండ్రులు భయాందోళన కు గురవుతున్నారని జిల్లా అధ్యక్షులు మద్దెలబండ సాయిబాబా అన్నారు. తమ గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించి విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదం చేయాలని తల్లిదండ్రులు వేడుకున్నారు. బస్సు సౌకర్యం కల్పిస్తే మరింత మంది విద్యార్థులు పాఠశాలలో ప్రవేశం పొందే అవకాశం ఉందని, లేదంటే విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశం ఉందని విద్యార్థులు వాపోయారు. ఈ కార్యక్రమంలో తాడూరు మండల నాయకులు జన్ను ఆంజనేయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
https://epaper.vaarthavedhikasurya.com

నాగర్‌కర్నూల్

నకిలీ ఎరువుల వ్యాపారంపై ..
జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 04 (వార్త వేదిక సూర్య) :

నాగర్ కర్నూల్ జిల్లాలోని రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందుబాటులో ఉండేలా చూడడమే జిల్లా యంత్రాంగం అత్యున్నత ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. రైతులను మోసం చేస్తూ నకిలీ ఎరువుల తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరంగా కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేస్తూ, మంగళవారం ఉదయం పత్రికా ప్రకటన విడుదల చేశారు.

నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇటీవలే నకిలీ డైఅమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) ఎరువులు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా పరిపాలన, వ్యవసాయ శాఖ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. బిజినపల్లి, తిమ్మాజిపేట, తాడూరు, కల్వకుర్తి మండలాల్లో నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో ప్రముఖ ఎరువుల కంపెనీల పేర్లతో నకిలీ లేబుళ్లు అతికించిన మొత్తం 872 డీఏపీ ఎరువుల బ్యాగులు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

ఈ కేసులకు సంబంధించి బిజినపల్లి పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ.187/2026), తాడూరు పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ.96/2026), కల్వకుర్తి పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ.263/2026)లలో భారతీయ న్యాయ సంహిత (దీఛీూ), ట్రేడ్ మార్క్స్ చట్టం, ఎరువుల (నియంత్రణ) ఉత్తర్వులు--1985లోని సంబంధిత నిబంధనల కింద మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

నకిలీ ఎరువుల అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వ్యవహారంలో మొత్తం తొమ్మిది మంది ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని, వారిలో

ఏడుగురిని అరెస్టు చేయగా, పరారీలో ఉన్న మరో ఇద్దరిని పట్టుకునేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని తెలిపారు.

స్వాధీనం చేసుకున్న ఎరువుల నమూనాలను రాష్ట్ర ఎఫ్‌సీఓ నాణ్యత నియంత్రణ ప్రయోగశాలకు పంపగా, రసాయన విశ్లేషణలో నత్రజని, భాస్వరం వంటి కీలక పోషక ప్రమాణాల్లో తీవ్ర లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. దీంతో వాటిని అధికారికంగా నాన్-స్టాండర్డ్ / నకిలీ ఎరువులుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వెల్లడించారు.

నిందితులపై నిత్యావసర వస్తువుల చట్టం--1955లోని సెక్షన్ 3, 7తో పాటు ఇతర వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా, నిత్యావసర వస్తువుల చట్టంలోని సెక్షన్ 6ూ ప్రకారం స్వాధీనం చేసుకున్న ఆస్తులను జప్తు చేసే రెవెన్యూ ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ నాగర్ కర్నూలు జిల్లాలోని రైతులకు పలు సూచనలు చేశారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను తప్పనిసరిగా లైసెన్స్ పొందిన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ూూజూ), రైతు సేవా కేంద్రాలు వంటి అధికారిక విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలని సూచించారు.

ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా అధికారిక బిల్లు లేదా రసీదు తీసుకోవాలని, బిల్లు లేని వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దని,

గుర్తింపు లేని వ్యక్తులు, రిజిస్టర్ కాని వ్యాపారులు లేదా అనధికార రవాణా వాహనాల ద్వారా ఎరువులు విక్రయించినట్లయితే వాటిని కొనుగోలు చేయరాదని రైతులకు హెచ్చరించారు. నకిలీ ఎరువుల విక్రయాలు, అనుమానాస్పద నిల్వలు లేదా అనధికార విక్రేతల గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో నకిలీ ఎరువుల అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా నిరంతరం కొనసాగుతుందని, రైతులను మోసం చేసే వ్యక్తులు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

జిల్లా వ్యాప్తంగా నేడు సైబర్ అవగాహన కార్యక్రమాలు..

సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ -- జిల్లా ఎస్పీ డి. జానకి..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగృక్తా దివస్ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డి. జానకి, తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, మార్కెట్ ప్రాంతాలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రదేశాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది సైబర్ భద్రతపై అవగాహన కల్పించనున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే నకిలీ పెట్టుబడి ఆఫర్లు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, డిజిటల్ అరెస్ట్, కస్టమర్ కేర్ పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా అధికారిక వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లను మాత్రమే వినియోగించాలని, సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడం లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .సైబరక్రైమ్ .గోవ్ .ఇన్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. అలాగే బలమైన పాస్‌వర్డ్‌లు, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్‌ను తప్పనిసరిగా వినియోగించాలని పేర్కొన్నారు.

ప్రజల అప్రమత్తతే సైబర్ నేరాల నివారణకు అత్యంత ప్రభావవంతమైన ఆయుధమని, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సురక్షిత డిజిటల్ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఆగస్టు 13 నుంచి ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారానే ఎరువుల పంపిణి...

ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచన..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో ఆగస్టు 13వ తేదీ నుంచి భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ ఎఫ్ ఎస్ (ఫర్టిలైజర్ ఫ్లెయింగ్ స్క్వాడ్ /ఫర్టిలైజర్ సేల్స్) యాప్ ద్వారానే యూరియా, డీఏపీతో పాటు అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువుల పంపిణీ చేపట్టనున్నట్లు నవాబుపేట మండల క్లస్టర్ వ్యవసాయాధికారి తెలిపారు.

ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎరువులు కొనుగోలు చేయాలనుకునే ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని, అప్పుడే వారి వివరాలు ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్‌లో కనిపిస్తాయని తెలిపారు. కావున రైతులు ఈ వారం రోజుల్లోపు తమ పరిధిలోని ఏఈఓ లేదా సమీప మీసేవ కేంద్రాన్ని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు పూర్తి చేసుకోవాలని నవాబుపేట క్లస్టర్ వ్యవసాయాధికారి విజ్ఞప్తి చేశారు.

బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్...

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో బోనాల పండుగ మహోత్సవం సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే, నియోజకవర్గ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం దోనూరు గ్రామానికి చెందిన క్యాత్రమోని భాస్కర్ అకాల మరణం పట్ల జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.మంగళవారం దోనూరు గ్రామానికి చేరుకున్న ఎర్ర శేఖర్, భాస్కర్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఎర్ర శేఖర్ ఆకాంక్షించారు.

పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్న
జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 04 (వార్త వేదిక సూర్య) :

నాగర్‌కర్నూలు జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య పూర్ణకుంభంతో, వేదమంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, యువత విద్య, ఉపాధి రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా మరింత పురోగతి సాధించాలని స్వామివారిని జిల్లా కలెక్టర్ ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య, శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, ఆలయ పురాతన వైభవం, భక్తుల విశ్వాసం, నిత్య పూజా కార్యక్రమాలు, వార్షిక ఉత్సవాల ప్రాముఖ్యత గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ దేవాలయం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులను ఆకర్షిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమని, స్వామివారి దర్శనంతో భక్తులు తమ కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారని తెలిపారు. వేద పండితులు వేదాశీర్వచనాలతో జిల్లా కలెక్టర్‌ను ఆశీర్వదించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని ఆలయ విశిష్టతను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిశుభ్రత, మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ఆలయాన్ని సందర్శించే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఎంపీడీవో సుధాకర్, స్థానిక ఎస్సై, వివిధ శాఖల అధికారులు, ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో తెలంగాణ వారసత్వ శాఖతో ఒప్పందం..

మహబూబ్‌నగర్, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

ఎన్‌టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మహబూబ్‌నగర్‌లో మంగళవారం తెలంగాణ ప్రభుత్వ వారసత్వ శాఖ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెరిటేజ్)తో అవగాహన ఒప్పందం కుదిరింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. వి. రాజేంద్ర ప్రసాద్, తెలంగాణ ప్రభుత్వ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొ. అర్జున్ రావు పరస్పర సహకారంతో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ వారసత్వం, చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక సంపద పరిరక్షణపై విద్యార్థినుల్లో అవగాహన పెంపొందించేందుకు సంయుక్తంగా సెమినార్లు, వర్క్‌షాప్‌లు, వారసత్వ ప్రదేశాల సందర్శనలు, పరిశోధన కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్‌లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. వి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ఈ అవగాహన ఒప్పందం విద్యార్థినులకు వారసత్వ పరిరక్షణపై అవగాహనతో పాటు విలువైన శిక్షణా అవకాశాలను అందిస్తుందని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొ. అర్జున్ రావు మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం ద్వారా యువతలో వారసత్వ పరిరక్షణ పట్ల బాధ్యతాభావం పెంపొందుతుందని, చారిత్రక సంపద సంరక్షణలో విద్యార్థుల పాత్ర మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్ల 42% పై అన్ని పార్టీలు స్పందించాలి

నాగర్ కర్నూల్ ఆగస్టు 04 (వార్త వేదిక సూర్య) :

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డా. కాళ్ల నిరంజన్ మాట్లాడుతూ భారతదేశంలో మెజార్టీగా ఉన్న బీసీలకు 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి ఇప్పటివరకు కులగణన పూర్తి చేయకపోవడం, జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించకపోవడం, బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ లేకపోవడం కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిలువెత్తు నిదర్శనం అని విమర్శించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుండి 42 శాతానికి పెంచుతూ 2023లో అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి, గవర్నర్ కు పంపినప్పటికీ నేటికీ ఆమోదం రాకపోవడంతో అమలు ఆగిపోయిందని అన్నారు. అమలుకు ఆమోదం తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేయకుండా దాటవేత ధోరణి అవలంబిస్తుందని మండిపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా ఒకే సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, బీసీలకు బడ్జెట్ కేటాయింపుల్లో సరైన కేటాయింపు లేకపోవడమే కాకుండా కేటాయించిన నిధులు కూడా ఖర్చు చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు.

కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రతి ఏటా లక్ష కోట్లు, ఐదేళ్లపాటు ఐదు లక్షల కోట్లు కేటాయించి బీసీల సర్వతోముఖ అభివృద్ధికి పెద్దపీట వేస్తామని చెప్పిన ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ను కూడా ఖర్చు పెట్టలేకపోతుందని, రాజీవ్ యువ వికాసం ద్వారా బీసీ నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని చెప్పి దానిపై నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలు అధికారంలోకి రావడానికి మాత్రమే పనికొచ్చాయే తప్ప ప్రజలకు అందలేదని విమర్శించారు.

ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో వివిధ పార్టీల ఎంపీలు 42% బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రస్తావించాలని,

తెలంగాణలో ప్రవేశపెట్టిన 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో పొందుపరిచి అమలు చేసే విధంగా పార్టీలకతీతంగా ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

బీసీల హక్కుల విషయంలో ఇకపై ఎటువంటి జాప్యం చేయవద్దని, నిరంకుశ ఆలోచనను విరమించుకోవాలని హితవు పలికారు. 78 ఏళ్లుగా ఎదురుచూస్తున్న బీసీలకు ఇదే సరైన సమయం. ప్రశ్నించే హక్కు మన రాజ్యాంగ హక్కు. 42% రిజర్వేషన్ సాధించే వరకు మా పోరాటం ఆగదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, తిరుపతయ్య బీసీ రైతు విభాగం అధ్యక్షుడు నిరంజన్ యాదవ్ యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య బీసీ మహిళా అధ్యక్షురాలు సి.హెచ్ రేణుక నాయకులు గంగోజి, రవీందర్ గౌడ్ రిపోర్టర్ శ్రీనివాసులు, గొడుగు రాజు మౌలానా బిసివిద్యార్థి సంఘం అధ్యక్షుడు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 77
బుధవారం
05 ఆగష్టు 2026

హరీష్ రావుపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

కాంగ్రెస్ నేతలు హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి: ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, ఆగస్టు 4 (వార్తా వేదిక సూర్య)

హరీష్ రావుపై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, వాటిని వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 1300 మంది అమరుల త్యాగాలతో ఏర్పడిన పవిత్ర తెలంగాణను కాంగ్రెస్ నేతలు తమ వ్యాఖ్యలతో అపవిత్రం చేస్తున్నారని ఆరోపించారు.

రాజకీయాల్లో శాస్త్రీయ దృక్పథంతో చర్చలు జరగాలని, క్షుద్ర పూజలు, మూఢనమ్మకాల పేరుతో వ్యక్తిగత విశ్వాసాలను లక్ష్యంగా చేసుకోవడం తగదని అన్నారు. హరీష్ రావుపై కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అద్దంకి దయాకర్, సామా రామ్మోహన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

దేవాలయాలకు వెళ్లి పూజలు చేయడం ప్రతి వ్యక్తికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, హరీష్ రావు ఏ దేవాలయానికైనా వెళ్లడం ఆయన వ్యక్తిగత విషయం అని పేర్కొన్నారు. అలాంటి అంశాలను రాజకీయ వివాదంగా మార్చడం సరికాదన్నారు.

కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు హరీష్ రావును మాత్రమే కాకుండా హిందూ సమాజాన్ని, అఘోర సంప్రదాయాలను కూడా అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకుంటే చట్టపరమైన, రాజకీయ పరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

హరీష్ రావు ఇప్పటికే పంపిన లీగల్ నోటీసులకు కాంగ్రెస్ నేతలు సమాధానం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ నాయకత్వం రాజకీయ లబ్ధి కోసం అసత్య ఆరోపణలు చేస్తోందని ఆరోపిస్తూ, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ సమావేశంలో డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కె. కిషోర్ గౌడ్, గోసుల శ్రీనివాస్ యాదవ్, అభిలాష్ రంగినేని, కల్వకుర్తి శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

పోలీసు నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేయొద్దు

వయోపరిమితి పెంచాలి.. లాంగ్ జంప్ నిబంధనలు సవరించాలి: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 4 (వార్తావేదిక సూర్య)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోలీసు నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం జరగకుండా వయోపరిమితిని పెంచడంతో పాటు నియామక నిబంధనల్లో తక్షణ సవరణలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 13 వేల ఉద్యోగాలనే భర్తీ చేసిందని, డీజీపీ ప్రకారం ఇంకా 19 వేల పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కేవలం 7 వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ నంబర్ 31 ద్వారా కానిస్టేబుల్, ఎస్సై పోస్టులకు వయోపరిమితి పెంచినప్పటికీ, తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో పాత వయోపరిమితినే అమలు చేయడం అభ్యర్థులకు తీవ్ర అన్యాయమని అన్నారు. హైదరాబాద్ నగరంలో కొత్త పోలీసు కమిషనరేట్లు ఏర్పడిన నేపథ్యంలో రాష్ట్రపతి ఉత్తర్వుల కారణంగా కొత్త నోటిఫికేషన్లకు ఆలస్యం అవుతుందని ప్రభుత్వం చెబుతోందని, అలాంటి పరిస్థితిలో పాత జిల్లాల ప్రాతిపదికన కొత్త కమిషనరేట్లలో ఉద్యోగాలను భర్తీ చేయాలని సూచించారు.

ఫైర్ డిపార్ట్‌మెంట్ పోస్టులకు డ్రైవింగ్ లైసెన్స్ నిబంధన విధించడం, లాంగ్ జంప్‌కు కొత్త నిబంధనలు తీసుకురావడం వల్ల అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. లాంగ్ జంప్ అర్హతను 4 మీటర్ల నుంచి 3 మీటర్లు 4 అంగుళాలకు పరిమితం చేయాలని గతంలో కాంగ్రెస్ నాయకులే డిమాండ్ చేశారని గుర్తు చేశారు.ఎస్సై పోస్టుకు రూ.1,500, కానిస్టేబుల్ పోస్టుకు రూ.1,000 పరీక్ష ఫీజు వసూలు చేయడం ద్వారా ప్రభుత్వం నిరుద్యోగులతో వ్యాపారం చేస్తోందని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగాలకు ఎలాంటి ఫీజులు వసూలు చేయబోమని కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, పోలీసు నియామకాల్లో వయోపరిమితిని పెంచి అభ్యర్థులకు న్యాయం చేయాలని దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ప్రతి మూడు నెలలకు జిల్లా మత్స్య సహకార సంఘాలతో సమీక్ష.. కోహెడలో ఇంటిగ్రేటెడ్ ఫిష్ మార్కెట్ వేగవంతం: మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్, ఆగస్టు 4 (వార్తా వేదిక సూర్య)

రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమం, మత్స్య రంగ అభివృద్ధి, సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మంగళవారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, ప్రమోటర్లతో నిర్వహించిన సమావేశంలో మత్స్యకారుల సమస్యలు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.

రాష్ట్రంలోని 26 వేల చెరువులు, 100 రిజర్వాయర్లలో చేపల పెంపకాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మత్స్యకారులకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఇన్సూరెన్స్, మోపెడ్‌లు, రిటైల్ ఫిష్ అవుట్‌లెట్‌ల ఏర్పాటు కోసం కార్యాచరణ చేపడుతున్నట్లు వెల్లడించారు.

ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమస్యలను సమీక్షిస్తామని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని కొనసాగించడంతో పాటు పెండింగ్ బకాయిల విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

విద్యార్థుల పోషకాహారాన్ని మెరుగుపరిచే దిశగా మధ్యాహ్న భోజన పథకంలో చేపలను చేర్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు నెలకొన్న మత్స్య సహకార సంఘాల సభ్యత్వ వివాదాలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు.

హైదరాబాద్ కోహెడలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ ఫిష్ మార్కెట్ పూర్తయిన తర్వాత ఆన్‌లైన్ ద్వారా చేపల విక్రయాలు, పంపిణీకి అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.1.34 కోట్ల ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను ప్రభుత్వం పరిష్కరించిందని వెల్లడించారు.మత్స్య సహకార సంఘాల అధ్యక్షులకు ప్రోటోకాల్ కల్పించే అంశంపై ప్రభుత్వంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

మహబూబ్‌నగర్

నవాబుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ...

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి... జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి. జానకి, మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్‌లు, కేసు రికార్డులు, సీసీటీఎన్ఎస్ నమోదు వివరాలు, పెండింగ్ కేసుల పురోగతిని పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి, పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేయాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి,ప్రజలకు మెరుగైన సేవలుఅందించాలి.సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన, రాత్రి గస్తీ బలోపేతం, గ్రామస్థాయి సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్సై నరేందర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ తరలింపునకు కేంద్ర మంత్రిని కోరిన ఎంపీ డీకే అరుణ..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదించిన జీహెచ్ఎంసీ ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎం) ప్లాంట్‌ను ఇతర ప్రాంతానికి తరలించాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. డంపింగ్ యార్డ్ వల్ల ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ తాగునీటి వనరులు, భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ప్రజల ఆరోగ్యం, రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆమె వివరించారు. స్థానికుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని ప్రాజెక్టును పునఃసమీక్షించడంతో పాటు సీపీసీబీ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీ కమిటీని ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు.

క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు: లక్ష్మీపల్లి సర్పంచ్ లక్ష్మీ ఆంజనేయులు...

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన బాలల సభకు గ్రామ సర్పంచ్ పెద్దమోని లక్ష్మీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసిస్తే అన్ని రంగాల్లో రాణించవచ్చని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమా ల్లోనూ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంచంద్రయ్య, హెచ్ఎం కె. మురళీధర్, ఇన్‌చార్జి హెచ్ఎం లయన్ అశ్విని చంద్రశేఖర్, వార్డు సభ్యులు రాములు, మల్లమ్మ,వెంకటేష్,ఉపాధ్యాయులు శంకర్, మదన్ మోహన్, విజయలక్ష్మి, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూరాల ప్రాజెక్టుకు భారీ వరద.. 27 గేట్లు ఎత్తివేత...

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు కొనసాగుతోంది. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 2,05,000 క్యూసెక్కులు ఉండగా, 27 గేట్లు ఎత్తివేసి 2,14,338 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా, ప్రస్తుతం 317.490 మీటర్లుగా నమోదైంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 7.627 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ, దిగువ జూరాల జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

అదనపు ఎస్పీని కలిసిన నాగర్‌కర్నూల్ ఆర్మ్డ్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 4 (వార్తా వేదిక సూర్య):

నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్మ్డ్‌రిజర్వ్ ఏఎస్ఐ కోస్గి యాదయ్య, శ్రీనివాస్ మంగళవారం మహబూబ్‌నగర్ అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నంను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబ్‌నగర్‌లో జరుగుతున్న బోనాల ఉత్సవాల సందర్భంగా అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేసి, మర్యాదపూర్వకంగా సమావేశమైనట్లు తెలిపారు.

విద్యా వాలంటీర్ల శిక్షణ శిబిరానికి డీఈఓ విజయకుమారికి ఆహ్వానం..

మహబూబ్‌నగర్, ఆగస్టు 4 (వార్తా వేదిక సూర్య):

మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి విజయకుమారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఈ నెల 8, 9, 10 తేదీలలో మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రంలో నిర్వహించనున్న విద్యా వాలంటీర్ల శిక్షణ శిబిరానికి మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ ఆహ్వానించారు.

ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో చేపట్టిన శతశాతం' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను పెంపొందించే లక్ష్యంతో ప్రతిభావంతులైన విద్యా వాలంటీర్లను ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ఈ మూడు రోజుల శిక్షణలో బోధనా నైపుణ్యాలు, విద్యార్థులతో మెలగే విధానం, పాఠ్యాంశాలపై లోతైన అవగాహన, ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ టూల్స్ వినియోగం, వ్యక్తిత్వ వికాసం, పరీక్షల సిద్ధత వంటి అంశాలపై నిపుణులైన అధ్యాపకులు శిక్షణ ఇవ్వనున్నారు.

గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి ప్రతిభను వెలికితీయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి విద్యా వాలంటీర్లను ప్రోత్సహించాలని డీఈఓ విజయకుమారిని కోరారు.

ఈ సందర్భంగా ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ టి. రవీందర్ రెడ్డి, జీహెచ్ఎంలు బాలు యాదవ్, ఆనంతప్ప, హెచ్ఎం హరినాథ్, రాజు నాయక్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు నెలంతా 'సురక్షకా తిరంగా' సైబర్ అవగాహన కార్యక్రమాలు..

సైబర్ నేరాలపై అవగాహనే రక్షణకు మొదటి అడుగు..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 4 (వార్త వేదిక సూర్య):

సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆగస్టు నెల మొత్తం సురక్షకా తిరంగా' పేరుతో జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమాలను జిల్లా ఎస్పీ డి. జానకి బుధవారం (ఆగస్టు 5) ఉదయం 10 గంటలకు ఎస్‌వీఎస్ వైద్య కళాశాల లో ప్రారంభించనున్నారు.

సైబర్ మోసాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు, డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు తెలుసుకొని సురక్షితమైన డిజిటల్ జీవన విధానాన్ని అలవర్చుకోవాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదగిరిగుట్ట ఆగష్టు 4 (వార్త వేదిక సూర్య) : మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజార్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రం--3 ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు..అంగన్వాడీ కేంద్రానికి వచ్చే తల్లి,బిడ్డల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కేంద్రంలో నమోదైన చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల వివరాల సంఖ్య ఎంత అని , వారందరూ ప్రతిరోజూ కేంద్రానికి హాజరవుతున్నారా లేదా హాజరును ఏ విధంగా నమోదు చేస్తున్నారని , అటెండెన్స్ నిర్వహణ ను పరిశీలించారు. చిన్నారులకు ప్రతిరోజూ ఏ విధమైన పోషకాహారం ఇస్తున్నారని , చదువు, ఆటలు ఏ విధంగా నేర్పిస్తున్నారని అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తల్లిదండ్రులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం చిన్నారులకు రంగులు, బొమ్మలు చూపించి వాటి పేర్లు చెప్పించాలని ప్రోత్సహిస్తూ వారి అభ్యాస స్థాయిని పరిశీలించారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందుతున్నదా అని , పాలు, గుడ్లు, పప్పులు తదితర పోషకాహార పదార్థాలు తగినంతగా సరఫరా అవుతున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు .అక్కడకు వచ్చిన గర్భిణీ స్త్రీలతో కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత శాతం ఎంత ఉందని అడిగి ప్రతి నెల రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏ ఆసుపత్రిలో వైద్య పరీక్షలుచేయించుకుంటున్నారని గర్భిణీ స్త్రీని, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని, జిల్లా జనరల్ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ,విధులు నిర్వహిస్తున్న బీఎల్వోలుగా వారు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)కు సంబంధించిన అన్ని ఫారాలను అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి సేకరించాలని సూచించారు. ఇంకా మిగిలి ఉన్న వారి నుండి కూడా ఫారాలు సేకరించి, పూర్తిగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా సరిచూసి సమర్పించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మూసి ఉద్ధృతి, నిలిచిపోయిన రాకపోకలు

వలిగొండ, ఆగస్టు 4 (వార్తావేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామం వద్ద మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాలకు వరద నీరు పెరగడంతో బ్రిడ్జిపైకి నీరు చేరింది. దీంతో సంగెం-భువనగిరి మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.బ్రిడ్జిపై వరద నీరు ప్రవహిస్తుండటంతో వాహన దారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితిని గమనించిన అధికారులు బ్రిడ్జి వద్ద అప్రమత్త చర్యలు చేపట్టి, ఎవరూ వరద నీటిలో ప్రయాణించవద్దని హెచ్చరించారు.వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని, బ్రిడ్జిపైకి వెళ్లే ప్రయత్నం చేయవద్దని వలిగొండ ఎస్సై వి యుగేందర్ గౌడ్ తెలిపారు. పరిస్థితిని పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉన్నారు.

వ్యసన రహిత భారత నిర్మాణానికి యువత ముందుకు రావాలి

- మాదకద్రవ్యాల నిర్మూలనలో బ్రహ్మకుమారీస్ సేవలు అభినందనీయం

- భువనగిరి సీఐ యేశమోని అర్జున్

భువనగిరి టౌన్ ఆగస్టు 4: వార్త వేదిక సూర్య

వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యువత కృషి చేయాలని భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యేశమోని అర్జున్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం, ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నశాముక్త భారత్ -- 10 కోట్ల ప్రతిజ్ఞల మెగా క్యాంపెయిన్" కార్యక్రమాన్ని మంగళవారం భువనగిరిలోని కృషి ఐటీఐ క్యాంపస్‌లో దరిపల్లి అనంత రాములు ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ అర్జున్ మాట్లాడుతూ, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సరదా పేరుతో సిగరెట్, గుట్కా, తంబాకు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితమే నాశనం అవుతుందని హెచ్చరించారు. హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం బ్రహ్మకుమారీస్ సంస్థ చేపడుతున్న సేవలను ఆయన అభినందించారు. భువనగిరి పట్టణ ఎస్ఐ కర్నాటి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ, విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే భవిష్యత్ ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం భువనగిరి ఇన్‌చార్జి చంద్రావతి అక్కయ్య మాట్లాడుతూ, వ్యసన విముక్త భారత నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా 10 కోట్ల మందితో ప్రతిజ్ఞ చేయిస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి వ్యక్తిలోని కామ, క్రోధ, లోభ, మోహ, అహంకారం వంటి దుర్గుణాలతో పాటు మద్యం, సిగరెట్, గుట్కా వంటి వ్యసనాలపై విజయం సాధించడమే నిజమైన రావణ సంహారమని పేర్కొన్నారు.కృషి ఐటీఐ, వాత్సల్య విద్యాసంస్థల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు కూడా అవసరమని, తల్లిదండ్రులు, గురువులు చూపిన మార్గంలో నడిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాగ్దేవి జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల అధ్యాపకులు కొలను శ్రావణ్ రెడ్డి, వీరయ్య, వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, మహేందర్, కృషి ఐటీఐ అధ్యాపకులు నామోజు రమేష్, చామకూర శ్యామ్ కుమార్, గుమ్మిడెల్లి రమేష్, విద్యార్థులు, అలాగే బ్రహ్మకుమారీస్ సంస్థకు చెందిన బీకే బాలేశ్వర్, బీకే చారి, బీకే రామేశ్వర్, బీకే జహంగీర్ కుమార్, బీకే అరుణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరూ వ్యసన రహిత భారత నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

నేడు లైన్స్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్ ఇన్సాలేషన్

ప్రమాణ స్వీకారం చేయనున్న నూతన కార్యవర్గం

ముఖ్య అతిథులు రేపాల మదన్మోహన్

జిల్లా వైస్ గవర్నర్ సతీష్ కుమార్

(యాదాద్రి భువనగిరి బ్యూరో)

ఆగస్ట్ 4 వార్తా వేదిక సూర్య

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పడ్డ లైన్స్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్ 320 ఈ ప్రారంభం కానున్నది. ప్రముఖ వ్యాపారవేత్త లయన్ రంగా కృష్ణయ్య ఆధ్వర్యంలో 50 మంది సభ్యులచే క్లబ్బు ఏర్పడింది. గత 20 ఏళ్ల క్రితం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. కొంతకాలం అనంతరం వివిధ కారణాల వలన క్లబ్బు సేవలు తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో మరోసారి లైన్స్ క్లబ్ సేవలను భువనగిరి పట్టణ ప్రాంతానికి అందించాలని గొప్ప లక్ష్యంతో క్లబ్బును పునరుద్ధరించినట్లు సభ్యులు తెలిపారు. నూతన క్లబ్బు కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం జరగనున్నది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మాజీ గవర్నర్ పీఎంజిఎఫ్ లయన్ రేపాల మదన్మోహన్, జిల్లా వైస్ గవర్నర్ ఎం జి ఎఫ్ లయన్ సతీష్ కుమార్ పాల్గొని సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

ఈశ్వరమ్మను అభినందించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట ఆగష్టు 4 (వార్త వేదిక సూర్య) : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థా నం నూతన ట్రస్ట్ బోర్డు సభ్య రాలిగా ఇటీవల నియ మితులైన పోచబోయిన ఈశ్వ రమ్మను మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి యాదగిరిగుట్ట స్వామి వారి పవిత్ర ప్రసాదాన్ని అందజేసి, శాలువాతో సత్కరించారు. దేవాలయ బోర్డు సభ్యురాలిగా నూతన బాధ్యతలు స్వీకరించినందుకు గాను ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. యాదాద్రి క్షేత్ర అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు ఈశ్వరమ్మను తన వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

చిత్తాపురం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

వలిగొండ, ఆగస్టు 4 (వార్తా వేదిక సూర్య):వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం అంగన్వాడి కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వల్లమాల మానస పాల్గొని మాట్లాడుతూ చిన్నారులకు తల్లిపాలు ఎంత ఆరోగ్యకరమని ,పిల్లల పుట్టిన గంట లోపు తల్లిపాలు తాగించాలని అన్నారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ ,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పసల విజయానంద్, అంగన్వాడీ టీచర్ ఆర్ మంజుల ,గోపరాజు పల్లి అంగన్వాడి టీచర్ ఎస్ మణెమ్మ, గర్భవతులు, బాలింతలు, తల్లులు తదితరు పాల్గొన్నారు.

10న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

- క్విట్ ఇండియా స్ఫూర్తితో 'జైల్ భరో'కు సన్నద్ధం కావాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు

మోటకొండూరు /వార్త వేధిక సూర్య :-

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న చేపట్టే జైల్ భరో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం మోటకొండూరులో సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ రైతులు, కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆయన మండిపడ్డారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం, నూతన లేబర్ కోడ్‌ల పేరుతో 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం దారుణమన్నారు. విదేశీ దిగుమతులను ప్రోత్సహిస్తూ దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర రాక రైతులు ఏటా లక్షల కోట్లు నష్టపోతున్నారని, వెంటనే పార్లమెంట్‌లో మద్దతు ధరల చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీరును ఎండగడుతూ 10న జరిగే పోరాటంలో రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు, నాయకులు వంగపల్లి సాయిలు, బైరపాక సర్వయ్య, ఆడెపు ఇస్తారి, వేముల విఠల్, సీహెచ్ రోమన్, బొట్ల మైసయ్య, కొల్లూరి పద్మ, లక్ష్మీ నరసయ్య, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలి

- మండల ప్రధాన కార్యదర్శి దామెర లక్ష్మి

- మోటకొండూరులో మహాసభల కరపత్రాల విడుదల

మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-

భారత జాతీయ మహిళా సమాఖ్య (ఐఫీ×ఐ) యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలని సమాఖ్య మోటకొండూరు మండల ప్రధాన కార్యదర్శి దామెర లక్ష్మి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో, ఆగస్టు 5న ఆలేరులోని గౌడ సంఘం భవనంలో జరగనున్న జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్నా మహిళలపై వరకట్న వేధింపులు, అత్యాచారాలు, గృహహింస, సైబర్ నేరాలు పెరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల పూర్తిస్థాయి అమలు, మహిళల సామాజిక భద్రత, హక్కుల సాధనే లక్ష్యంగా జరిగే ఈ జిల్లా 4వ మహాసభలకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకురాళ్లు బీరకాయల లక్ష్మి, మంగమ్మ, గొట్టిపాముల శోభ, మంజుల, లావణ్య, అరుణ, ఇప్ప సిద్ది ఎల్లమ్మ, చిన్న ఎల్లమ్మ, భాగ్యమ్మ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మంత్రి వెంకట్ రెడ్డి చేయూత

మోత్కూరు/ అడ్డగూడూరు ఆగష్టు 04 (వార్త వేదిక సూర్య): అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన బాలెంల మల్లిస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఆకాల మృతి చెందారు.నిరుపేద కుటుంబానికి చెందిన మల్లి స్వామి కుటుంబాన్ని ఆదుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి రాష్ట్ర రోడ్డు భవనాలు,సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ఇటీవల తెలియపర్చగా వెంటనే స్పందించిన మంత్రి వెంకట్ రెడి 50 వేలు రూపాయలను మంగళవారం సందీప్ రెడ్డి ద్వారా మృతుని కుటుంబానికి పంపించారు.ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఆపద అంటే పార్టీలకు కుల మతాలకు అతీతంగా రాష్ట్రంలో అనేక నిరంతరం పేద కుటుంబాలను గొప్ప మనసున్న వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని పేర్కొన్నారు మంత్రి వెంకట్ రెడ్డి పంపించిన 50 వేల రూపాయలను స్థానిక నాయకులతో కలిసి మృతుని భార్యకు అందజేశారు.ఈ కార్యక్రమం డిసిసి కార్యదర్శి కడారి రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారి శెట్టి మల్లేష్, స్థానిక నాయకులు గూడెపు పాండు,గోదాల సోమన్న, పూలపల్లి రాజశేఖర్ రెడ్డి షేక్ సమీర్, చుక్క యాదగిరి, పరిగెల సత్యనారాయణ, దుప్పటి ఉపేందర్ అనిల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల ఫోటోగ్రాఫర్ల నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు, ఆగష్టు 04 (వార్త వేదిక సూర్య):

మోత్కూరు మండల ఫోటోగ్రఫీ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఆ కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోమటి జనార్ధన్,ఉపాధ్యక్షులు ఎండి అస్లం, ప్రధాన కార్యదర్శి అమరవతి వెంకన్న,కోశాధికారి సాజిద్, ఫోటో గ్రఫి భరోసా సభ్యులుగా ఉప్పల రాజశేఖర్ గుండు శ్రీను, చీమల వీరస్వామి, చేపూరి అనిల్, జిక్కి.పెండం మహేష్, పుల్కారపు వేణు,ఎడ్ల ప్రవీణ్, ఎడ్ల శ్రీకాంత్, పందుల ప్రవీణ్, గుండు మహేష్, తండ్రాల మహేష్,గనగాని రాజేష్, గండు భాస్కర్, పెద్ది సాయి వికాస్, పురుగుల గణేష్, జట్టంగి ప్రవీణ్, బూడిద మహేష్, వెంకటేష్, కూరెళ్ళ రమేష్, కూరెళ్ళ రాజశేఖర్ , కూరెళ్ళ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యమత్యత ద్వారానే సంపూర్ణ అభివృద్ధి

చౌటుప్పల్, ఆగస్టు 4 వార్తా వేదిక సూర్య :

ప్రజలు ఐక్యమత్యంగా ఉండడం ద్వారానే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్యోతి ప్రజ్వలన ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇలాంటి విభేదాలు లేకుండా ప్రజలంతా కలిసిమెలిసి ఉండడంతో కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు చేయి చేయి కలుపుదాం అభివృద్ధి సాధించుకుందాం అనే నినాదంతో ఏర్పడిన విద్యానగర్ కాలనీ ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు మున్సిపాలిటీకే ఆదర్శంగా నిలుస్తున్న విద్యానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటిని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ముత్యాల హన్మంత రెడ్డి, కౌన్సిలర్ పాక చిరంజీవి, కాలనీ గౌరవ అధ్యక్షుడు మండల్ సుభాష్ చంద్ర చారి, ప్రధాన కార్యదర్శి వనం రాజు, కోశాధికారి ముటుకుల్లోజు సదానంద చారి, ప్రతినిధులు ఢిల్లీ శంకర్ రెడ్డి ,చిరందాసు ధనుంజయ, ముటుకుల్లోజు ప్రభాకరాచారి ,బొడ్డు సంజీవరెడ్డి, సందగళ్ళ నాగరాజుగౌడ్, కొంపల్లి వెంకటరెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, దాసోజు సంపూర్ణ చారి, వీసం నరసింహారెడ్డి, కొయ్యడ వెంకన్న, దండెం సత్తిరెడ్డి, గుంటోజు జంగయ్య చారి, వీరమల్ల సూర్యనారాయణ, కొర్పు రి గోపాల్ ,నల్లమల పూర్ణచంద్రరావు, బొబ్బిళ్ళ దనేష్ కుమార్, ఆందోజు నాగభూషణ చారి, ముటుకుల్లోజు అశోక్ కుమార్, సూరోజు సత్యనారాయణ, కర్నాటి శ్యాం ప్రసాద్, కొత్త వెంకటేశం, జిల్లా బిక్షం, పిల్లలమర్రి దా మోదర్, బొంగు మహేష్ ,బైరు కృష్ణ, ఉడుగు అశోక్ కుమార్, కొలను ప్రమోద్, ఉయ్యాల జంగయ్య పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 77
బుధవారం
ఆగస్టు, 5, 2026

ఎల్‌నీనో ప్రభావ రక్షణకై వైవిద్ధీకరణను అవలంబించాలి

కలెక్టర్ అనురాగ్ జయంతి

(యాదాద్రి భువనగిరి బ్యూరో), ఆగస్టు 4 వార్తా వేదిక సూర్య

ఎల్ నినో ప్రభావం మరియు నీటి కొరత నుంచి రైతులను రక్షించేందుకు పంటల వైవిధ్యీకరణను అవలంబించాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపు నిచ్చారు.మంగళవారం జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారుల తో మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఎల్ నినో ప్రతికూల ప్రభావం, వర్షపాతం లోటు, మరియు భూగర్భ జలాల మట్టాలు ఆందోళనకరంగా పడిపోతున్న నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా రైతులు పంటల వైవిధ్యీకరణను అవలంబించి, కరువును తట్టుకునే మరియు తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి విజ్ఞప్తి చేశారు.వాతావరణ మార్పుల కారణంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువగా, అస్థిరంగా వర్షపాతం నమోదవుతోందని, దీంతో నేలలో తేమ, భూగర్భ జలాల పునరుద్ధరణ, వ్యవసాయానికి నీటి లభ్యత తగ్గిపోయాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో అధిక నీరు అవసరమయ్యే పంటలను నిరంతరం సాగు చేయడం వల్ల భూగర్భ జల వనరులపై తీవ్రమైన ఒత్తిడి పెరగడంతో పాటు పంటలు విఫలమయ్యే ప్రమాదం కూడా అధికమవుతోందని పేర్కొన్నారు.

"వ్యవసాయం భవిష్యత్తు ప్రతి నీటి బొట్టును సంరక్షించడంపైనే ఆధారపడి ఉంది. సంప్రదాయ పంటల విధానాలను అనుసరించకుండా, వర్షపాతం, నేల పరిస్థితులు, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకుని రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలి. శాస్త్రీయ పంట ప్రణాళికే ప్రస్తుత అవసరం," అని యాదాద్రి జిల్లా కలెక్టర్ అన్నారు.

రైతులు క్రమంగా వాతావరణ మార్పులను తట్టుకునే, కరువు నిరోధక పంటల వైపు మళ్లాలని సూచించారు. అందులో: పప్పుధాన్యాలు: కందులు (రెడ్ గ్రామ్), పెసలు (గ్రీన్ గ్రామ్), మినుములు (బ్లాక్ గ్రామ్), శనగలు (బెంగాల్ గ్రామ్), ఉలవలు (హార్స్ గ్రామ్), అలసందలు (కౌపీ).

చిరుధాన్యాలు: జొన్నలు, సజ్జలు, కొర్రలు, సామలు, రాగులు. నూనెగింజల పంటలు: నువ్వులు, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశెనగ (తగిన తేమ ఉన్న ప్రాంతాల్లో).

వర్షాధార వాణిజ్య పంటలు: శాస్త్రీయ నిర్వహణతో అనుకూల ప్రాంతాల్లో పత్తి.

ఉద్యాన పంటలు: డ్రిప్ సాగుతో ఆయిల్ పామ్, మునగ, జామ, సీతాఫలం, రేగు, ఉసిరి.

ఈ పంటలకు గణనీయంగా తక్కువ నీరు అవసరమవుతుందని, తక్కువ తేమ పరిస్థితుల్లో కూడా మెరుగ్గా పెరుగుతాయని, నేల సారాన్ని మెరుగుపరుస్తాయని, సాగు వ్యయాన్ని తగ్గిస్తాయని, తక్కువ వర్షపాతం ఉన్న సంవత్సరాల్లో కూడా స్థిరమైన ఆదాయాన్ని అందిస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చిరుధాన్యాలు మరియు పప్పుధాన్యాల ప్రోత్సాహం పోషకాహార భద్రతను, వాతావరణ అనుకూలతను కూడా బలోపేతం చేస్తుందని తెలిపారు.వ్యవసాయ, ఉద్యానవన, రెవెన్యూ, భూగర్భ జలాలు, గ్రామీణాభివృద్ధి శాఖలకు రైతు వేదికలు, రైతు సమావేశాలు, క్షేత్ర ప్రదర్శనల ద్వారా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పరిపాలన ఆదేశించింది. స్థానిక వ్యవసాయ-వాతావరణ పరిస్థితులు మరియు అందుబాటులో ఉన్న నీటి వనరులను ఆధారంగా చేసుకుని రైతులకు అనువైన పంటల ఎంపికపై మార్గనిర్దేశం చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించింది.డ్రిప్ సాగు, స్ప్రింక్లర్ సాగు, వర్షపు నీటి సంరక్షణ, వ్యవసాయ చెరువులు, మల్చింగ్, నేల తేమ సంరక్షణ వంటి నీటి సంరక్షణ చర్యలను రైతులు అవలంబించాలని, తద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచి భూగర్భ జల వనరులను కాపాడాలని జిల్లా కలెక్టర్ కోరారు.శాస్త్రీయ సలహాలు, మెరుగైన పంట ప్రణాళిక, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు ద్వారా రైతులకు సాధ్యమైన అన్ని సాంకేతిక సహాయాన్ని

అందించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలిక వ్యవసాయ స్థిరత్వం మరియు రైతుల జీవనోపాధి మెరుగుదల కోసం భూగర్భ జల వనరుల సంరక్షణ, వాతావరణ అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సంస్థలు మరియు అన్ని భాగస్వాములు కలిసి పనిచేయాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట ఆగష్టు 4 (వార్త వేదిక సూర్య) : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం రోజు క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు.ఇట్టి ఆకు పూజలో భక్తులు మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్నారుల ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాలు ఎంతో దోహదం

మోత్కూరు, ఆగష్టు 04 (వార్త వేదిక సూర్య): చిన్నారుల శారీరక, మానసిక ఎరుగుదలకు అంగన్వాడి కేంద్రాలు ఎంతో దోహదపడతాయని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డంస్వప్న, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా అన్నారు. మంగళవారం మోత్కూరు పట్టణంలోని 1, 3వ,అంగన్వాడి కేంద్రాలలో జరిగిన తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలకు గంట లోపు ముర్రుపాలు పట్టించాలని, గంట లోపు ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని పూర్వ ప్రాథమిక విద్యను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం చిన్నారులకు యూనిఫామ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాజీ, సూపర్వైజర్ జ్యోతి అంగన్వాడి టీచర్లు ఎం.సునీత ,దాసరి యాకలక్ష్మీ ఆశా వర్కర్ గోరంట్ల శాంత,తల్లులు, చిన్నారులు,గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన జిల్లా యువజన విభాగం నాయకుడు మిస్బా

భువనగిరి టౌన్ ఆగష్టు 4, వార్త వేదిక సూర్య

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను యాదాద్రి భువనగిరి జిల్లా యువజన విభాగం నాయకుడు మిస్బా మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతం, యువతను మరింతగా పార్టీ కార్యకలాపాల్లో తన వంతు కృషి చేస్తా అన్నారు. జిల్లాలో యువజన విభాగం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై జరుగుతున్న పోరాటాలు, పార్టీ విస్తరణకు సంబంధించిన అంశాలను మిస్బా కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు.



హరిత వడాయిగూడెమే లక్ష్యం - ఘనంగా వనమహోత్సవం

- మహిళా సంఘాల భవనానికి శంకుస్థాపన

జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

భువనగిరి రూరల్ ఆగస్టు 4: వార్త వేదిక సూర్య

భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, హరిత వాతావరణ లక్ష్యంగా గ్రామ సర్పంచ్ నీల శిరీష ఓంప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వనమ హోత్సవం ఈ సందర్భంగా మహిళా సంఘాల భవనానికి శంకు స్థాపన కూడా చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు హాజరయ్యారు. గ్రామంలోని ఊరకుంట ప్రాంతంలో ఈత, ఖర్జూరం, చింత తదితర మొక్కలను నాటారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎ. భాస్కర్ రావు మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించడానికి, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. వడాయిగూడెం గ్రామాన్ని ఆదర్శ హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు.గ్రామ సర్పంచ్ నీల శిరీష ఓంప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత గ్రామ పంచాయతీతో పాటు గ్రామ ప్రజలందరిదేనని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత పచ్చదనంతో, ఆరోగ్యకరమైన వాతావరణంతో

అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. నాగిరెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. తుక్యా నాయక్, జిల్లా పంచాయతీ అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి, డీఎల్పీఓ బి. శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీఓ జి. విజయలక్ష్మి, ఎక్సైజ్ సీఐ వేణుకుమార్, ఎస్ఐ నరేష్, ఎంపీఓ ఎం. దినకర్, ఏపీఎం మల్లేష్, ఉపసర్పంచ్ సుక్కల శంకర్, పంచాయతీ కార్యదర్శి కె. ఆమని, వార్డు సభ్యులు, జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

ఎస్.వీ. ఎన్ పాఠశాలలో 'నషా ముక్త్ భారత్' అవగాహన

బ్రహ్మకుమారీస్ వ్యసన రహిత సమాజ పిలుపు

యాదగిరిగుట్ట ఆగష్టు 4 (వార్త వేదిక సూర్య) :యువతను చెడు వ్యసనాల నుంచి కాపాడుతూ, ఆరోగ్యకరమైన మరియు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడమే లక్ష్యంగా యాదగిరిగుట్ట పట్టణంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ యాదగిరిగుట్ట కేంద్ర వ్యవస్థాపకురాలు బీకే నాగమణి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, హోమ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో' సహకారంతో దేశవ్యాప్తంగా ఈ బృహత్ ఉద్యమం కొనసాగుతోందన్నారు. రాజయోగ సాధన ద్వారా ఒత్తిడి, ఆందోళనలను జయించి వ్యసనాల నుంచి శాశ్వత విముక్తి పొందవచ్చని ఆమె పిలుపునిచ్చారు. ఎస్.వీ. ఎన్‌ఫౌండర్

కరస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్ మాట్లాడుతూ... "ఇవాళ్టి యువత దేశానికి అతిపెద్ద బలం. విద్యార్థి దశ నుంచే సరైన ఆధ్యాత్మిక విలువలు, నైతికతను అలవర్చుకోవడం ద్వారా మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించవచ్చు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీకే రామేశ్వర్ మరియు ఎస్.వీ. ఎన్ డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ విశిష్ట అతిథులుగా పాల్గొని, ప్రచారానికి మద్దతు తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 30,166 కి పైగా అవగాహన కార్యక్రమాల ద్వారా 3.63 కోట్ల మందికి సందేశం అందించామని, 3.19 కోట్ల మంది వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేశారని నిర్వాహకులు తెలిపారు.10 కోట్ల వాగ్దానాల సేకరణ లక్ష్యంతో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, విద్యార్థులు మరియు స్థానికులు వ్యసన రహిత భారత్ కోసం ప్రతిజ్ఞ తీసుకున్నారు."మాదకద్రవ్య రహిత భారతదేశం ఎ ఆరోగ్యకరమైన భారతదేశం ఎ అభివృద్ధి చెందిన భారతదేశం!"ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, ఎస్.వీ. ఎన్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

యాదగిరిగుట్ట ఆగష్టు 4 (వార్త వేదిక సూర్య) :యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో మంగళవారం సైబర్ నేరాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిజిటల్ లావాదేవీలు, ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.ఈ సందర్భంగా ఎస్ఐలు యాదయ్య, ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ ఫిషింగ్ లింకులు, ఓటీపీ మోసాలు, క్యూఆర్ కోడ్ స్కామ్‌లు, సోషల్ మీడియా హ్యాకింగ్, ఆన్‌లైన్ షాపింగ్ మోసాల వంటి సైబర్ నేరాల గురించి వివరించారు. ఓటీపీ, పిన్, సీవీవీ, పాస్‌వర్డ్ వంటి గోప్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని, బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించి టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.తెలియని లింకులు, యాప్‌లను క్లిక్ చేయవద్దని, అధికారిక వెబ్‌సైట్లు, యాప్‌లను మాత్రమే వినియోగించాలని, మొబైల్, కంప్యూటర్‌లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని అధికంగా పంచుకోవద్దని అవగాహన కల్పించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే సంబంధిత బ్యాంకుకు సమాచారం ఇవ్వడంతో పాటు 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి, జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు యాదయ్య, ఖాజా మొయినుద్దీన్‌తో పాటు పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

న్యాయవాదుల హత్యలు , రక్షణ చట్టాలు ఏర్పాటుచేసిన ప్రభుత్వాలకి సిగ్గుచేటు

లాయర్స్ ఫోరం అధ్యక్షుడు, న్యాయవాది నర్రి స్వామి

చౌటుప్పల్ ఆగస్టు 4 వార్తా వేదిక సూర్య తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ చట్టాలు అమలులోకి వచ్చిన తర్వాత కూడా మల్లయ్య అనే న్యాయవాదిని అతి దారుణంగా హత్య చేసిన దుండగులను ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సామాజిక చైతన్యత రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పురం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హై కోర్ట్ న్యాయవాది నర్రి స్వామి తెలంగాణ లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కార్యాలయంలో న్యాయ వాదులతో కలిసి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాలు ఏర్పాటు చేసి వాటిని పగడ్బందీగా అమలు చేయడంలో విఫలంగా ఇవ్వడం చాలా సిగ్గుచేటు అన్నారు మల్లయ్యను హత్య చేసిన వారిని పబ్లిక్ గా ఎన్కౌంటర్ చేసి ప్రజలకు సమాజానికి న్యాయవాదుల చట్టాల నిలబడి తెలియజేయాలని డిమాండ్ చేశారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **Emailld:vaarthavedhikasurya2025@gmail.com**